ప్రజాశక్తి

ఆదివారం 10 మార్చి 2024

1568 మంది విద్యార్థులు గైర్హాజరు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్ పరీక్షకు 1568 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షకు మొత్తం విద్యార్థులు 24099 మంది హాజరు కావాల్సి ఉండగా వారిలో 22531 మంది హాజరయ్యారు. 1568 మంది గైర్హాజరయ్యారని ఆర్ఐఒ ఎం.ఆదినారాయణ తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.

పరీక్షల తీరును పరిశీలిస్తున్న ఆర్ఐఒ

మాదవరాయ మెట్టలో క్వారీ

- ప్రాజెక్టుల నెపంతో కొల్లగొడుతున్న వైనం
- నిబంధనలకు విరుద్ధంగా క్వారీలు అప్పగింత
- స్థానికుల ఉపాధికి భారీ గండి

కార్పొరేట్ల చేతుల్లోకి క్వారీలు

ప్రజాశక్తి - జామి

జిల్లాలోని మైనింగ్ క్వారీలన్నీ కార్పొరేట్లు చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. ప్రజా ప్రాజెక్టులు పేరు చెప్పి రూ.కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారు. ఫలితంగా స్థానికుల ఉపాధి అవకాశాలకు గండి కొడుతున్నారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని పావులుగా వాడుకుంటున్నారు. రూ.లక్షలు ఎర చూపి, మైనింగ్ నిబంధనలకు సునాయాసంగా అతిక్రమిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జామి మండల కేంద్రాల్లో క్వారీల పని తీరును పరిశీలిస్తేకార్పొరేట్ల మైనింగ్ మాఫియా తీరు ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

జిల్లాలో 200కు పైగా రోడ్డు మెటల్ క్వారీలు, వంద వరకూ గ్రావెల్ క్వారీలు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా క్వారీలు రెవెన్యువల్ జరగక, పూర్తి స్థాయి ప్రభుత్వ అనుమతులు లేని పరిస్థితి. ప్రధానంగా ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ (ఇసి)లు లేక క్వారీలు, వాటిపై ఆధారపడిన స్టోన్ క్రషర్లు మూత బడ్డాయి. దీంతో వీటిపై ఆధార పడిన వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. ఇది ఇలా ఉండగా, ఖాళీగా ఉన్న క్వారీల పై బడా కార్పొరేట్ల కన్ను పడింది. ఇప్పటికే జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ ప్రాజెక్టుల టెండర్లను దక్కించుకున్న బడా కాంట్రాక్టర్లు ఖాళీగా ఉన్న క్వారీలను అడ్డగోలుగా కొల్లగొడుతున్నారు. వాస్తవానికి లీజు రెన్యువల్ కానీ క్వారీ పనులు చేయడానికి సాధ్యం కాదు. అలాగని లీజు కాలం ఉండడంతో వాటిని రద్దు చేసి, కొత్తలీజు ఇవ్వడానికి నిబంధనలు ఒప్పుకోవు. పైగా రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీని ప్రైవేటుకు అప్పగించడంతో క్వారీ మైనింగ్ కుదరని పని. ఈ నేపథ్యంలో దాదాపుగా క్వారీలు ఖాళీ అయిన పరిస్థితి.ప్రాజెక్టు కాంట్రాక్టులకు క్వారీ మెటీరియల్ అవసరం కావడంతో ప్రభుత్వ పెద్దలతో సిఫార్సులు చేసుకుని, అడ్డగోలుగా క్వారీ లీజుదారులకు తులమో ఫలమో ఇచ్చి, క్వారీలు కొల్లగొడుతున్నారు. జామి, కొత్తవలస, గంట్యాడ మండలాల్లో నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి గుత్తేదారు జామి, ఆలుగుబిల్లి క్వారీలను ఈ విధంగా దక్కించుకున్నాయి. ఇప్పటికే లక్షల టన్నులు మైనింగ్ నిర్వహించారు. వాస్తవానికి క్వారీలు ఇసిలు, పర్మిట్‌లు అవసరం లేకుండా అధికార యంత్రాంగానికి కొంత ముట్ట జెప్పి, అడ్డగోలుగా క్వారీల్లో మైనింగ్ చేస్తున్నారు. అయితే అక్కడితో ఆగకుండా మిగిలిన క్వారీలను మరో ప్రాజెక్టు గుత్తేదారుకు అప్పగించి, వ్యాపారం చేస్తున్న పరిస్థితి. ఒక్క జామి, ఆలుగుబిల్లి క్వారీలు మాత్రమే కాదు. జిల్లా లో అన్ని క్వారీలు ప్రస్తుతం కార్పొరేట్ల చేతుల్లోనే ఉన్నాయి. ఇలా ఓల్టా చట్టాలను అతిక్రమించి, నాల్గు, ఐదు వందల అడుగులకు పైగా మైనింగ్ చేయడంతో చుట్టు పక్కల ప్రాంతాల్లో 5 కిలోమీటర్ల పైన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

స్థానికుల ఉపాధి అవకాశాలకు గండి

జిల్లాలో క్వారీలపై మొన్నటివరకు సుమారుగా 10 వేల మంది వరకు కార్మికులు ఆధారపడి జీవనం సాగించేవారు. నేడు మిషనరీ రావడం ఆ సంఖ్య సగానికిపైగా పడిపోయింది. అయితే కార్పొరేట్లు గుత్తేదారులుగా మారడంతో ఒరిస్సా, ఝార్ఖండ్, బీహార్ వంటి రాష్ట్రాల నుంచి కార్మికులను తెచ్చుకుని, స్థానికుల ఉపాధికి ఎసరు పెడుతున్నారు. ఇప్పటికైనా అటు ప్రభుత్వ ఆదాయాన్ని, స్థానికుల ఉపాధికి నష్టం చేసే కార్పొరేట్ల అడ్డగోలు చర్యలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతుల మీదుగా టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. సారిపల్లిలో నాలుగో దశలో 1024 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇప్పటివరకు సారిపల్లెలో నాలుగు దశలలో మొత్తం 2656 ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందించారు. పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ఎండాకాలంలో ఎప్పుడు కూడా ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా చేశామని అన్నారు. ఒక సామాన్య వ్యక్తి ఎమ్మెల్యే అయితే విజయనగరాన్ని ఇంత అభివద్ధి చేసి చూపించాను, మరొకసారి అవకాశం ఇస్తే సమస్యలు లేని విజయనగరంగా తీర్చిదిద్దుతానని అన్నారు. టీడ్కో ఇంటి పట్టాలు పంపిణీ సమయంలో ఏ ఒక్కరూ లబ్ధిదారుడు రూపాయి లంచం ఇవ్వలేదని, అధికారులు సైతం లంచం తీసుకోకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఎంఎం నాయుడు, నగర మేయర్ డిప్యూటీ మేయర్లు, పట్టణ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్‌ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శనివారం అందజేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ నుండి సుమారు 7 లక్షల 81 వేల రూపాయలు అందజేశారు.

వేడెక్కిన రాజకీయం

ప్రచారంలో వైసిపి, టిడిపి నేతలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎన్నికల వేడి విజయనగరం నియోజక వర్గంలో మరింత పెరిగింది. అధికార వైసిపి నాయకులు, ప్రతిపక్ష టిడిపి నేతలు ఎన్నికల ప్రచార హోరును పెంచేశారు. టిడిపి అభ్యర్థి పూసపాటి అదితి గజపతిరాజు, వైసిపి అధికారికంగా ఇంకా ప్రకటించక పోయినా ఆ పార్టీనుంచి ప్రస్తుత ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పోటీల్లో ఉన్నారు. ఇప్పటికే గత రెండు నెలలుగా పోటాపోటీగా అధికార ,ప్రతిపక్ష పార్టీలు నాయకులు ఇంటి ఇంటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కొద్ది రోజుల్లో ఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ప్రచారానికి మరింత పదునుపెట్టారు. ఇప్పటికే టికెట్లపై పూర్తి క్లారిటీ రావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను మెప్పించే కార్యక్రమంలో పడ్డారు. కోలగట్ల వీరభద్రస్వామి ఇప్పటికే వార్డు పర్యటనలు, వార్డుకు మీటింగులు పెడుతుండగా, అంతే స్థాయిలో టిడిపి అభ్యర్థి అదితి గజపతిరాజు ప్రచారం ప్రారంభించారు. మరో వైపు ఇరుపార్టీల్లోను అసంతృప్తులను తమ పార్టీలో చేర్చుకునే పనిని మరింత ముమ్మరం చేశారు. ఇప్పటికే వైసిపి అసంతృప్తి నాయకులు అవనాపు.విజయ్, పిల్లా విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు అయా వార్డుల్లో కొన్ని కుటుంబాలు టిడిపిలో చేరగా, రెండురోజుల క్రితం 8వ వార్డు కార్పొరేటర్ సుమతి సైతం టిడిపిలోచేరారు. అదే విధంగా టిడిపినుంచి యాదవ సంఘం నాయకుడు మన్యాల కృష్ణ మరి కొన్ని టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరాయి. గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలను కలుపుకునే పనిలో పడ్డారు. ఇప్పటికే ఎమ్మెల్యే కోలగట్ల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. జిల్లా కేంద్రంలో ఉద్యోగుల ఓట్లు అధికంగా ఉండటంతో వారిని ప్రసన్నం చేసుకునేందుకు ఆత్మీయ కలయికల పేరిట విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. టిడిపి నాయకులు సైతం ఉద్యోగులపై దృష్టి పెట్టారు. అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ను ఉపయోగించు కునేవిధంగా పావులు కదుపుతున్నారు. 2019 ఎన్నికల్లో ఈ ఇద్దరు అభ్యర్థులే పోటీ చేసిన విషయం తెల్సిందే. ఆ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కంటే ఎంపి అభ్యర్థి అశోక్ గజపతిరాజుకు వైసిపి కంటే 29వేలు ఓట్లు మెజారిటీ వచ్చింది. ఆ ఓట్లు ఈ దఫా తగ్గకుండా ఉండేలా ప్రణాళిక యుతంగా తెలుగు తమ్ముళ్లు పావులు కదుపుతున్నారు. అందుకు తగిన విధంగా వార్డు,గ్రామ స్థాయి నాయకులను నేరుగా కలిసే పనిలో అభ్యర్థి అదితి గజపతి రాజు ఉన్నారు. ఇలా రెండుపార్టీల అభ్యర్థులూ ప్రజలను కలవడంలో దూసుకు పోతున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఓట్లు, అభ్యర్థుల గెలుపోటములు ఎలా ఉంటాయి? అనే చర్చ జరుగుతోంది.

కోటబొమ్మాళిలో అచ్చెన్నాయుడును కలిసిన టిడిపి నాయకులు

బంగార్రాజుకు న్యాయం చేయాలి

- అప్పటి వరకు జనసేనతో కార్యక్రమాల్లో పాల్గొనేది లేదు
- అచ్చెన్నాయుడికి తేల్చిచెప్పిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-భోగాపురం

నెల్లిమర్ల నియోజవర్గం ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజుకు న్యాయం చేసే వరకు జనసేనతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొనేది లేదని నియోజవర్గంలోని నాలుగు మండలాల నాయకులు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుకు తేల్చి చెప్పారు. బంగార్రాజుకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని అచ్చెన్నా యుడు ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. భోగాపురం. పూసపాటిరేగ, డెంకాడ, నెల్లిమర్ల మండలాల అధ్యక్షులైన కర్రోతు సత్యన్నారాయణ, మహంతి శంకరరావు, పల్లె భాస్కరరావు, కడగల ఆనందకుమార్, నగర పంచాయతీ అధ్యక్షులు బైరెడ్డి లీలావతితో పాటు నాయకులంతా సుమారు 50కార్లలో బంగార్రాజును తీసుకొని శనివారం అచ్చెన్నా యుడును కలిశారు. మాజీమంత్రి పతివాడ నారాయణ స్వామినాయుడు వర్గం కూడా కలిసి వెళ్లడం గమనార్హం. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి పార్టీ కార్యాలయంలో వారంతా ఆయనను కలిశారు. టిడిపి కోసం ఎంతో కష్టపడినా పొత్తుల్లో భాగంగా జనసేనకు సీటు కేటాయించడంతో కేడర్‌తో చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపినట్లు సమాచారం. బంగార్రాజుకు న్యాయంచేసిన తరువాత ఆయనతో నియోజవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయించాకే జనసేనతో కలిసి పనిచేసేందుకు ముందుకు వెళ్తామని చెప్పినట్లు తెలిసింది. పొత్తుల్లో భాగంగా ఈ సీటును కేటాయించి నందున గెలిపించాల్సిన భాధ్యత మనమందరిపై ఉందని అచ్చెన్నాయుడు అన్నారు. బంగార్రాజు లాంటి నాయకుడిని వదులు కునేందుకు చంద్రబాబు సిద్ధంగా లేనందున ఏదోఒక న్యాయం చేస్తారని అన్నారు. రెండు మూడు రోజుల్లో బంగార్రాజుకు స్పష్టమైన హామీ వస్తుందని అన్నారు. అచ్చెన్నాయుడును కలిసిన వారిలో మహంతి చిన్నంనాయుడు, కంది చంద్రశేఖర్, పతివాడ తమ్మునాయుడు, అప్పలనారాయణ, సువ్వాడ రవిశేఖర్,వనజాక్షి, కడగల ఆనంద్, వెంపడాపు సూర్యనారాయణ, ఆకిరి ప్రసాదరావు, గేదెల రాజారావు, పాణీరాజు ఉన్నారు.

పోటెత్తిన పుణ్యగిరి

ప్రజాశక్తి-శృంగవరపుకోట రూరల్

దక్షిణ కాశీగా పేరొందిన పుణ్యగిరి ఉమా కోటి లింగేశ్వర ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి. మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి జాగారం చేసిన భక్తులు శనివారం వేకువజాము నుండే పుణ్యగిరి కొండకు చేరుకోవడంతో పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. శనివారం ఉదయం 9 గంటలు తరువాత జన ప్రవాహం బాగా పెరిగిపోయింది. దీంతో టికెట్ కౌంటర్, దార గంగమ్మ లోవ, కోటిలింగాల రేవు, పుట్టు దార మొదలగు ప్రాంతాలలో భక్తుల ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఎక్కడికక్కడే గంటల తరబడి నిలబడి పోయారు. ముసలి వాళ్ల, చంటి పిల్లలతో వచ్చినవారు ఇబ్బందులు పడ్డారు.

భక్తుల సేవలో పలు స్వచ్ఛంద సంస్థలు,

భక్తులకు పట్టణంలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, సంఘాలు భోజనాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు, పుణ్యగిరి వద్ద నిర్మాణంలో ఉన్న కళ్యాణ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు దంపతులు భోజన ఏర్పాట్లు చేశారు, పట్టణంలోని పాత వైసిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భక్తులకు పులిహోర, మజ్జిగ, ప్రసాదాలను పంపిణీ చేశారు, మండల ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో భక్తులకు పులిమోర మజ్జిగ పంపిణీ చేయగా ఆశా దేవి ట్రైర్స్ వారు బఠానీ, ఉసిరి, పులిహోర మొదలైనవి పంపిణీ చేశారు, సుబ్బరామిరెడ్డి సేవా పీఠం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేయగా

రామతీర్థంలో భక్తుల యాత్రికుల కోలాహలం

పుణ్యగిరి కొండపై ఉమాకోటి లింగేశ్వర స్వామి ఆయానికి వెళ్తున్న భక్తులు

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గేదెల తిరుపతి భక్తులకు మజ్జిగ పులిహోర పంపిణీ చేశారు, వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు ఉప్మా, మజ్జిగ పంపిణీ చేశారు, రైల్వే టి ఆర్ డి ఎలక్ట్రికల్ ఉద్యోగులు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేయగా రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు అదేవిధంగా రామన్ స్కూల్, శ్రీ రవితేజ స్కూల్ వారు మజ్జిగ పులిహోర పంపిణీ చేశారు,

ప్రసాదాలు పంపిణీ చేసిన భరత్

భక్తులకు విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాదాలను పంపిణీ చేశారు, ముందుగా తాహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ వద్ద భక్తులకు ఏర్పాటుచేసిన ప్రసాదం, మజ్జిగను ఆయన పంపిణీ చేశారు, కార్యక్రమంలో కోళ్ల లలిత కుమారి, ఇందుకూరి సుధారాజు, సర్పంచ్ సంతోష్ కుమారి, బీసెట్టి అరుణ, రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. దార గంగమ్మ దేవాలయం ఎదురుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ భరత్ భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్, లగుడు రవికుమార్, గుమ్మడి భారతి, ఇప్పాక త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజూ పోటెత్తిన జనం

నెల్లిమర్ల : రామ తీర్థం రామ స్వామి దేవస్థానంలో శివ రాత్రి జాతర రెండోరోజు శనివారం కూడా జనం పోటెత్తారు. శివరాత్రి సందర్భంగా భక్తులు జాగరణలు చేసి రామ తీర్థం రామస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం రామ కోనేరులో స్నానాలు చేసి తలనీలాలు సమర్పించి రామస్వామి, ఉమా సదాశివ స్వామి, బొడికొండ కోదండ రామ స్వామి ని దర్శించుకున్నారు. అంతకు ముందు రోజుదూర ప్రాంతాల నుంచి రాత్రి వచ్చిన భక్తులు కూడా తెల్ల వారు జామున మొక్కులు చెల్లించి సమీప తోటల్లో వంటలు చేసుకోని స్వంత గ్రామాలకు తరలి వెళ్లారు.

నేడు, రేపు మంత్రి బొత్స పర్యటన

ప్రజాశక్తి-విజయనగరం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం జిల్లాకు రానున్నారు. చీపురుపల్లి, గరివిడి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదివారం ఉదయం 10-30 గంటలకు చీపురుపల్లి మండలం కర్లాం చేరుకొని అక్కడ నుండి నిమ్మలవలస వరకు నిర్మించనున్న బి.టి.రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. 11.30 గంటలకు జి.ములగాం చేరుకొని కోనూరు వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంటకు చీపురుపల్లి 5వ వార్డులో సచివాలయం భవనాన్ని ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు గరివిడి మండలం ఏనుగువలస చేరుకొని గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తారు. 5.30 గంటలకు కుమరాం చేరుకొని గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను ప్రారంభిస్తారు. 6.30 గంటలకు పాలవలసలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను, ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. రాత్రికి విజయనగరం చేరుకుంటారు.

11వ తేదీ సోమవారం ఉదయం పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు వీరఘట్టం మండలం కిమ్మి గ్రామం చేరుకొని నాగావళి నదిపై నిర్మించిన వంతెన ప్రారంభిస్తారు. అక్కడే గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్ర భవనాలను కూడా ప్రారంభిస్తారు. అక్కడి నుంచి వంగర మండలం తలగాం చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు ఎం. సీతారాంపురం చేరుకొని సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్ నెస్ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. రాత్రి 7 గంటలకు విజయనగరం చేరుకొని నెహ్రూ పార్క్ ను ప్రారంభిస్తారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ డిడి మనోరంజని

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

మహిళా శిశు సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మనోరంజని

ప్రజాశక్తి-విజయనగరం కోట

గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ మనోరంజని అన్నారు. పోషణ పక్వడా లో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈనేపథ్యంలో బిసి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని డిడి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని అన్నారు. స్థానికంగా దొరికే మునగాకులో ఎక్కువ పోషక విలువలు ఉంటాయని, మునగాకు ఆరోగ్యానికి కూడా మంచిదని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్టుఫైడ్ రైస్ ను అందరూ వినియోగించుకోవాలని, గంజి పారవేయకుండా తాగడం గాని లేదా కుక్కర్లో అన్నం వండుకోవడం గానీ చేయాలని, దీని ద్వారా బియ్యంలో ఉన్న పోషక విలువలు శరీరానికి అందుతాయని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రాగి పిండి, అటుకులు, ఖర్జూరం చెక్కిలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారన్నారు ఐసిడిఎస్ పీడీ శాంత కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అనురాధ, జానకి, అంగన్వాడీ కార్యకర్తలు తిరుమల, రోహిణి, ప్రదీప ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

భూ పంపిణీ అంటే ఇదేనా?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ఎడమ చేతితో ఇచ్చేసి కుడిచేతితో లాగేసుకున్నాడట వెనుకటి ఓ ధర్మదాత. గిరిజనులకు భూమి పంపిణీ, అనగారిన వర్గాలకు కల్పిస్తున్న భూ హక్కుల తీరుతెన్నులు అచ్చంగా అలాగేవున్నాయి. గిరిజన అటవీ హక్కుల చట్టం ప్రకారం వారి సాగులోవున్న భూమి అత్యధికంగా పది ఎకరాల వరకు ఇవ్వవచ్చు. ఇక భూమిలేని దళితులకు అసైన్డ్ ల్యాండ్ ఇవ్వాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. పేదలు, వృత్తిదారుల సాగులోవున్న భూములు లాక్కోకూడదన్నది ఏ చట్టమో చెప్పనక్కర్లేదు. మానవత్వం ఉన్న వారెవరైనా ఇట్టే చెప్పగలరు. కానీ, విజయనగరం, పార్వతీపురం జిల్లాలో ఇవేవీ అమలు కావడం లేదు. 20ఏళ్లపైబడి సాగులోవున్న అసైన్‌మెట్ భూములు సంబంధిత డి-పట్టాదారులకు రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఎక్కడా అది నామమాత్రంగానే అమలు జరిగింది. మెంటాడ మండలంలోని వందలాది ఎకరాల అసైన్డు, సీలింగ్, అటవీశాఖ భూమి గిరిజనులు, దళితులు, పేదలు సాగుచేసుకుని దశాబ్దాలు తరబడి జీవనం సాగిస్తున్నారు. కాలక్రమంలో ఈ భూములపై పెత్తందార్ల కళ్లుపడ్డాయి. అర్ధబలం, రాజకీయ బలంతో తప్పుడు పత్రాలు సృష్టించుకుని లాగేసుకుంటున్నారు. దీనిపై ఆ ప్రాంత అమాయక గిరిజనులు, దళితులు, పేదలు ఎంతమొత్తుకున్నా అధికారులకు వినిపించడం లేదు. పైగా ఆక్రమణదారులకు అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఎపి ఆదివాసీ గిరిజన సంఘం, ఎపి వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యాన సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టినా అటు అధికారుల్లోగానీ, ఇటు రాజకీయ నాయకులకుగానీ పట్టడం లేదు. దీంతో, ఆక్రమణదారులకు సాక్షాత్తు డిప్యూటీ సిఎం రాజన్నదొర కొమ్ము కాస్తున్నారని, గిరిజనుడై ఉండి గిరిజనులనే వంచనకు గురిచేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించడమే గిరిజనులు చేసుకున్న పాపమా అంటూ గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. నియోజక వర్గంలో 18 కొండలను గుల్ల చేసేందుకు రాజన్నదొర అనుమతిచ్చి బడాబాబుల సేవలో మునిగి తేలుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాలూరు నియోజకవర్గ పరిధిలో 3200మంది గిరిజనులు పట్టాలు కోసం ఎదురు చూస్తుండగా, ఇప్పటికి కేవలం 490 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. సమస్య పరిష్కరించాలని కోరితే మంత్రి తిరిగి ఎదురు దాడి చేస్తున్నారని జనం మండిపడుతున్నారు.

దత్తిరాజేరు మండలం చినచామలాపల్లి సర్వే నెంబర్లు 1,2,3,100,101లో ఉన్న సుమారు 50ఎకరాల డి-పట్టా భూమిలో అదే గ్రామానికి చెందిన గొర్రెలు మేకలు పెంచుకుంటూ జీవిస్తున్నారు. ఈ భూమి తప్ప వారికి ఏ ఆధారమూ లేదు. ప్రభుత్వం కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు పేరిట ఈ భూమిని లాగేసు కునేందుకు ప్రయత్నిస్తోంది. ఇదే జరిగితే వృత్తిదారుల జీవనం అస్తవ్యస్తంగా మారనుంది. దీంతో తమకు న్యాయం చేయాలంటూ వారు తిరగని చోటు లేదు. సిపిఎం ఆధ్వర్యాన స్థానిక తహశీల్దార్, ఆర్‌డిఒ, కలెక్టర్ వరకు ఎన్నోసార్లు కలిసి వినతిపత్రాలు అందజేశారు. వాటిని అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడంతో గొర్రెలు, మేకల పెంపకం దారులు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇవేవీ అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టడం లేదని, ఎన్నికల్లో ఓట్ల కోసం మాత్రం రాజకీయ పార్టీలకు చెందిన వారు ఎగేసుకుని తమ వద్దకు వచ్చేస్తారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహిళలకు బహుమతులు అందజేస్తున్నసిటియు విసి కట్టమని

మహిళా భాగస్వామ్యంతోనే అభివృద్ధి

వైస్ ఛాన్సలర్ కట్టిమని

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యార్థినులు స్వశక్తితో ఎదిగే విధంగా తమను తాము మలచుకోవాలని, ధైర్య సాహసాలతో వ్యాపార, ఉద్యోగ, ఉపాధి రంగాలలో ముందడుగు వెయ్యడం ద్వారా వారి సామాజిక స్థాయి పెరగడమే కాకుండా దేశ ఆర్థిక పురోగతికూడా సాధ్యమని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టివి కట్టిమని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో శనివారం 'వసుదైక కుటుంబం' అనే అంశాలపై జరిగిన ఒకరోజు వర్క్‌షాప్‌లో ఒడిశా రాష్ట్రం బరంపురం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గీతాంజలి దాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛ, సమానత్వం, సాధికారిత తదితరమైనవి దొరికినప్పుడే పురుషులతో సమానంగా సమాజంలో పైకి ఎదుగుతారన్నారు. స్త్రీల పట్ల వివక్షత, వేధింపులు, అత్యాచారాలు తగ్గినపుడే స్వేచ్ఛగా బయటకు వచ్చి పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందడుగు వేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఉమెన్స్ సెల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ పరికిపండ్ల శ్రీదేవి, డాక్టర్ కుసుమ, డాక్టర్ ప్రేమ చట్టర్జీ, డాక్టర్ దివ్య కొనికల్, డాక్టర్ లత కల్యాంపూడి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసన్, ప్రొఫెసర్ కివడే, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాంబాబును అభినందిస్తున్న బేబినాయన

వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాంబాబు

ప్రజాశక్తి - బొబ్బిలి
టిడిపి విభిన్న ప్రతిభావంతుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బీమల రాంబాబును నియమిస్తూ ఆ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన రాంబాబు శనివారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జి బేబినాయనను మర్యాదపూర్వకంగా కోటలో కలిసి కృతజ్ఞతలు చెప్పారు. టిడిపి బలోపేతానికి పని చేస్తానని రాంబాబు అన్నారు.

ఎన్నికల కోసమే గ్యాస్ ధర తగ్గింపు

ప్రజాశక్తి - బొబ్బిలి
సార్వత్రిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర తగ్గించిందని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముమ్మన శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్యాస్ సిలెండర్ పై రూ.100 తగ్గించి ప్రజలను మోసం చేసేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్నా దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం లేదని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.

నేడు గురుకులం ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి - వేపాడ
గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఈ నెల 10న జరగనుందని ప్రిన్సిపాల్ టి.ఎమ్.ఫ్లోరెన్స్ తెలిపారు. 2024-25కు సంబంధించి 5వ తరగతి, ఇంటర్మీడియేట్‌లో చేరేందుకు అవకాశం కల్పిస్తు ఈ పరీక్ష పెడుతున్నామన్నారు. ఆ రోజు 5వ తరగతికి ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఇంటర్మీడియేట్‌కి మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. https://apbragcet.apcfss.in వెబ్‌సైట్‌లో హల్ టికెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రవేశ పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగా హాజరవ్వాలని సూచించారు. హల్ టికెట్స్‌తో పాటు ఆధార్ కార్డ్ కూడా తీసుకుని రావాలని, ఒఎమ్ఆర్ సీట్స్ బబులింగ్ చేయటానికి బ్లూ పెన్ కానీ, బ్లాక్ పెన్ కానీ తీసుకురావాలన్నారు. ఆలస్యంగా వస్తే అనుమతి ఉండదని తెలిపారు.

నెల్లిమర్ల: ఈ నెల 10న అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నామని గురుకుల ప్రిన్సిపాల్ కె. ఉషారాణి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశానికి ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10నుంచి 12గంటల వరకు, జూనియర్ ఇంటర్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 12నుంచి 2గంటల వరకు జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకొని గంట ముందుగా ఆధార్ కార్డు జెరాక్స్ కాపీతో పరీక్ష కేంద్రానికి రావాలని ఉషారాణి కోరారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - నెల్లిమర్ల
నగర పంచాయతీ పరిధిలో విద్యుత్ అంత రాయానికి వినియోగ దార్లు సహకరించాలని సబ్ స్టేషన్ ఎఇ పిచ్చయ్య కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని చంద్ర బాబు నగర్ ఫీడర్‌లో చెట్లు తొలగింపు, మరమ్మత్తులు చేపట్టడం వల్ల ఆదివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అగురు వీధి, జంగాల వీధి, గాంధీ నగర్ కాలనీ, కీర్తి వీధి, సువ్వాని వీధి, నాయుడు కాలనీ, కారు కొండ వీధి, అలబాన వీధి, శ్రీ రామ్ నగర్ కాలనీ, బైరెడ్డి వీధి, ఎస్‌సి కాలనీ, ఇందిరా కాలనీ, చంద్ర బాబు నగర్ కాలనీ, డైట్ కాలనీ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

జనసేన కార్యకర్తలకు సన్మానం

ప్రజాశక్తి - బొబ్బిలి

మహిళలను సత్కరిస్తున్న నాయకులు

జనసేనలో చురుకైన పాత్ర పోషించి ప్రజా సమస్యలు పరిష్కారానికి పని చేస్తున్న వీరమహిళలను జనసేన కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇంచార్జి గిరడ అప్పలస్వామి సన్మానించారు. జనసేన స్థాపించినప్పటి నుంచి ప్రజా సమస్యలు పరిష్కారానికి వీరమహిళలు పని చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానుల సంఘం అధ్యక్షులు లంక రమేష్, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయ స్వామి జాతర

ప్రజాశక్తి - వేపాడ
మండలంలోని వావిలపాడు గ్రామపంచాయతీ పరిధిలో సంజీవ్ మిట్ట వద్ద శ్రీ ఆంజనేయ స్వామి జాతర శనివారం ఘనంగా జరిగింది. పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రసాదాల స్వీకరించారు. ఈ సందర్భంగా ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన ఎడ్ల బల్ల యజమానులకు దాతల సమకూర్చిన ఆర్థిక సాయంతో నగదను అందజేశారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి - వంగర
మండలంలోని సంగాం సమీపంలో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి రూ.54,400 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వైవి జనార్ధన్ శనివారం తెలిపారు. పేకాట ఆడుతున్న 12 మందిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్
వేసవిలో పాదచారులకు దాహార్తిని తీర్చే మజ్జిగ చలివేంద్రాలను స్వచ్ఛంద సంస్థలు విస్తతంగా ఏర్పాటు చేయాలని విజయనగరం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు ముళ్ళపూడి సుభద్ర దేవి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని కోట కూడలి లో శనివారం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి 300 మంది కూలీలకి ,పాదచారులకు మజ్జిగ బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుభద్ర దేవి మాట్లాడుతూ తమ సంస్థ తరపున ప్రతి ఏడాది వేసవిలో మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వాసవి, సత్య లత, గీత, రుక్మిణీదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా రుద్రాభిషేకం

ప్రజాశక్తి - నెల్లిమర్ల
మహాశివరాత్రిని పురస్కరించుకొని రామతీర్థంలో టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 5 వేలమందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లోకం మాధవి నియోజకవర్గంలో చేసిన పలు కార్యక్రమాల గురించి ఎల్ఇడి స్క్రీన్‌పై ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రాంగణమంతా జనసేన జెండాలతో, జనసేన నినాదాలతో జనసైనికులు, లోకం మాధవి అభిమానులు సందడి చేశారు.

శివాలయాలకు భక్తుల తాకిడి

వేపాడ: మండలంలోని పలు శివాలయాలు శివరాత్రి నేపథ్యంలో శనివారం కిటకిటలాడాయి. ముఖ్యంగా బొద్దాం, పాటూరు, సోంపురం, కొండగుళ్ళు, వల్లంపూడి, బాణాది, నల్లబెల్లి గ్రామాలలో గల శివాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

రుద్రాభిషేకానికి హాజరైన యాత్రికులు

మహిళా ప్రాధాన్యత పెరగాలి

ప్రజాశక్తి - బొబ్బిలిరూరల్
దేశంలో మహిళా ప్రాధాన్యత పెరగాలని, ఏ దేశంలో మహిళల స్థానం గొప్పగా ఉంటుందో ఆ దేశం స్వాలంబన సాధించినట్లేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల సహా ధ్యక్షులు కస్తూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొదటిగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ గౌరి మాట్లాడుతూ అన్ని రంగాలలో దూసుకుపోయే సామర్ధ్యం ఉన్న అవకాశాలను వినియోగించుకోలేని పరిస్థితులు ఇప్పటికీ ఉన్నాయన్నారు. ప్రపంచంలో అన్నింటా అసమానతలలో భారతదేశం ముందు ఉండటం దురదృష్టం అన్నారు. విద్యా, ఉపాధి, ఉద్యోగాలలో వెనుకబాటుతనం కొనసాగుతోందన్నారు. లైంగిక వేధింపులు, అత్యాచారాలు, ఆడవాళ్ళు అక్రమ రవాణా వంటివి సమాజాన్ని పట్టి పీడుస్తున్నాయని వీటిని ఎదుర్కోవడంలో మహిళా టీచర్లు కీలకమైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రామమూర్తి, జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్, బొబ్బిలి మండలం, పట్టణం, రామభద్రపురం, బాడంగి, తెర్లాం, మక్కువ మండలాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు విజయగౌరి

డెంకాడ: ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా సాధికారత సెల్ బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెఎన్‌టియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. జయ సుమ, విశాఖ ఎన్.ఎస్.టి.ఎల్ సైంటిస్ట్ ఎం. విజయ హాజరై మాట్లాడారు. సమాజంలో వివిధ పాత్రల్లో ఉన్న మహిళల గురించి, వారు ఎదుర్కొనే సవాళ్ల గురించి వివరించారు. ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ టాక్, క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో వంటి పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిజిఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రమేష్, డాక్టర్ వైఎంసి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ పియుకె ప్రభ, మహిళా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంకాడ : బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

మహిళా పోలీసులను సత్కరిస్తున్న సిఐ, జెసి రాజు

బొబ్బిలి: అందరికి స్ఫూర్తినిచ్చే అతిపెద్ద శక్తి మహిళలేనని బొబ్బిలి సిఐ నాగేశ్వరరావు అన్నారు. మహిళా దినోత్సవ నేపథ్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే మహిళా పోలీస్‌లను బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు మాట్లాడుతూ మహిళలు పోలీస్ ఉద్యోగాలలో రాణించటం, ప్రతిభను కనపరచటం సమాజానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లోవ రాజు, రోటరీ ప్రతినిధులు గెంబలి శ్రీనివాసరావు, వి.శ్రీహరి, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి : జెడి

ప్రజాశక్తి - బొండపల్లి
గర్భిణులు, బాలింతలు తీసుకున్న ఆహారంలో పోషకపదార్థాలు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ మనోరంజని కోరారు. శనివారం మండలంలోని గొట్లాంలో జాతీయ పౌష్టికాహార పక్షోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ రోజు తీసుకొనే ఆహారంలో పోషక విలువలతో కూడిన ఆకు కూరలు, కూరగాయలు వంటి పదార్థాలు ఉండాలన్నారు. మనకు గ్రామాలలో అందుబాటులో ఉండే సహజ సిద్ధమైన ఆకు కూరలు ఆహారంగా తీసుకోవడం ద్వారా చాలా వరకు రక్త హీనతను నివారించవచ్చని చెప్పారు. బయట దొరికే జంకు ఫుడ్స్ కాకుండా ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలని పిల్లలకు ఇవ్వడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడవచ్చునని అన్నారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతి కుమారి పోషాకాహార పక్షోత్సవాల ద్వారా పౌష్టికాహారం పై బాలింతలకు, గర్భిణులకు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసియస్ అద్యక్షులు మహంతి రమణ, సర్పంచ్ ఆదిలక్ష్మి, సీనియర్ వైసిపి నాయకులు మీసాల తులసీరావు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం : పక్షోత్సవాల్లో పాల్గొన్న మహిళలు

బొండపల్లి : ర్యాలీ చేస్తున్న ఐసిడిఎస్ అధికారులు, విద్యార్థులు

తెర్లాం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీల్లో ఆదివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, జి. లక్ష్మి, సునీత, పిల్లల తల్లిదండ్రులు, కిషోర్ బాలికలు, ఎఎన్ఎం పాల్గొన్నారు.

భయం పోగొట్టేందుకే ఫ్లాగ్‌మార్చ్

ప్రజాశక్తి - రామభద్రపురం
త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లలో పోలింగ్ పై ఉన్న భయాలు పోగొట్టి నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఫ్లాగ్ మార్చ్ (పోలీసు కవాతు) నిర్వహిస్తున్నట్లు బొబ్బిలి రూరల్ సిఐ తిరుమలరావు తెలిపారు. శనివారం కొండ కెంగువ పంచాయతీలో స్థానిక ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, సిఆర్‌పిఎఫ్ సాయుధ పోలీసులుతో కలిసి గ్రామమంతా కలియతిరిగి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగ కుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు పోలీసు యంత్రాంగం ఉందనే భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ చేస్తున్నట్లు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహ కరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని కోరారు. గ్రామ సర్పంచ్ సుజాత, వైస్ ఎంపిపి ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చీపురుపల్లి : ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు

చీపురుపల్లి: రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించుటకుగాను చీపురు పల్లి పట్టణంలో సిఐ షణ్ముఖరావు, ఎస్ఐలు కిరణ్ కుమార్ నాయుడు, లోకేష్ ఆధ్వర్యంలో కేంద్ర పోలీసు బలగాలు ఫ్లాక్ మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహిం చేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

టిడిపితోనే సంక్షేమం : కోండ్రు

ప్రజాశక్తి - రాజాం
సంక్షేమానికి పుట్టినిల్లు టిడిపి అని మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ అన్నారు. శనివారం రాజాం టౌన్‌లో గల 15వ వార్డు మల్లయ్య పేట, కాకర్ల వీధి, లచ్చయ్యపేట వీధుల్లో ఉదయం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 21 వార్డు బొబ్బిలి సెంటర్, గొల్ల వీధి, చాకల వీధిలో ఎన్నికల ప్రచారం చేశారు. కోండ్రు మాట్లాడుతూ ఈ ఎన్నికల కోసం టిడిపి ఎదురు చూడటం లేదని జగన్‌ను ఓడించేందుకు ప్రజలే ఎదురు చూస్తున్నారని అన్నారు. బాబు పాలనకోసం రాష్ట్ర ప్రజానీకం ఎదురుచూస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అడ్డగోలుగా నిత్యావసర ధరలు, ఇసుక మాఫియా రాష్ట్రంలో తీవ్రమైన సమస్యలతో తల్లడిల్లుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు సూరాడ చంద్రమోహన్, రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాశరావు, పొట్నా చిట్టి బాబు, నాగల్ల అప్పలనాయుడు, దుప్పల పూడి శ్రీను, టంకాల కన్నంనాయుడు, ఎస్ రమేష్ కుమార్, కిమిడి అశోక్ కుమార్, దూబ ధర్మారావు, గురవాన నారాయణరావు, గుత్తు రమణ, యందవ సూరిబాబు, నక్కిన మల్లి, కోన జయ్యమ్మ, నాగాళ్ళ ప్రసాద్, నాగళ్ళ ఆదినారాయణ, కొడిబోయిన గోవింద, బొండాడ రమణ, మరిపిల్లి పోలినాయుడు, అంపోలు శ్రీను, జనసేన నాయకులు ఉర్లాపు పోలిరాజు పాల్గొన్నారు.

కోండ్రుకు తిలకం దిద్దుతున్న మహిళ

38వ రోజుకు మిమ్స్ ఉద్యోగుల పోరాటం

ప్రజాశక్తి - నెల్లిమర్ల
మిమ్స్ ఉద్యోగులు, కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం చేస్తున్న నిరశన సమ్మె 38వ రోజుకి చేరుకుంది. శనివారం స్థానిక ఆర్ఒబి వద్ద నిరసన కొనసాగించారు. మొక్కవోని దీక్షతో యూనియన్ వెంటే ఉంటామని ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు. సిఐటియు సమక్షంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తేనే విధులకు హాజరవుతామని స్పష్టం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్ మాట్లాడుతూ మిమ్స్ ఉద్యోగులు, కార్మికుల పక్షాన నిలిచి న్యాయమైన సమస్యలు పరిష్కారం జరిగే వరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రెండు మూడు రోజుల్లోగా జనవరి నెల జీతాలు, 7డిఎలు చెల్లించి వేతన ఒప్పందం చేయకపోతే ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లి మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మిమ్స్ యాజమాన్యం, ప్రభుత్వ అధికార్లు స్పందించి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు కిల్లంపల్లి రామారావు, యూనియన్ నాయకులు ఎం నారాయణ రావు, మూర్తి, నాగభూషణం, గౌరి, వరలక్ష్మి, కామునాయుడు, బి. బంగారునాయుడు రామకృష్ణ, మధు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సురేష్

మహిళతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు రమణ, అప్పారావు

11న ఎండిఎం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - జామి
మండలంలోని అన్నంరాజపేట మాధ్యాహ్న బోజన కార్మికుల తొలగింపు చర్యలు తక్షణమే ఆపాలని సిఐటియు నాయకులు మద్దెల రమణ, గాడి అప్పారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని విజినిగిరి, జన్నివలస, వెన్నే, విఆర్ పాలెం, తెలగాపాలేం, బలరాంపురం, కుమారామ్, ఎంకెవలస, రామయ్యపాలెం, లోట్లపల్లి, సంత యాతపాలెం తదితర గ్రామాల్లో పర్యటించి, మధ్యాన్న బోజన వర్కర్ల సమస్యల డిమాండ్లపై నిర్వాహకులతో మాట్లాడి, పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు జోక్యంతో కార్మికులను తొలగించాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఎంఇఒ కార్యాలయం, పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపడతామని, ఆ కార్యక్రమంలో మండల నిర్వాహకులు అందరూ పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సత్య కళాశాలలో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి-విజయనగరం
స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఉద్యోగ నైపుణ్యాలపై ఐదు రోజుల పాటు జరిగిన వర్క్ షాప్ శనివారం ముగిసింది. వర్క్ షాప్ ను మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూం, నాంది ఫౌండేషన్, ఎపి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. నాంది ఫౌండేషన్ ట్రైనర్స్ కె.గౌతమ్ శంకర్, వేణు గోపాల్ ఐదు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థినులకు సర్టిఫికేట్‌లు అందజేశారు. కళాశాల సంచాలకులు శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలను పెంచుకొనపోతే ఈ పోటీ ప్రపంచంలో మంచి అవకాశాలను అందిపుచ్చు కోలేమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు ఈనెల 21, 23 తేదీలలో 15 కంపెనీలతో జాబ్ మేళాను నిర్వహిస్తారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవ మణి, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.ఉదయ్ కిరణ్, ఆంగ్ల అధ్యాపకులు కె.పుష్పలత, విద్యార్థినులు పాల్గొన్నారు.

'ద మేజర్ థీమ్స్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయనగరం
నగరానికి చెందిన ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు చనమల్లు, సీతం ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎన్. సతీష్ కుమార్‌లు రచించిన 'ద మేజర్ థీమ్స్ అండ్ కన్సర్న్స్ ఆఫ్ ఇండియన్ క్యాంపస్ నోవెల్' అనే పుస్తకాన్ని మాజీ ఎమ్‌పి డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి, సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ధీర ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ బొత్స సందీప్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ నవలలో రచయితలు భావి తరాలకు ఉపయోగపడే విషయాలను క్రోడీకరించి, వాటిని తొమ్మిది భాగాలుగా వర్గీకరించి ప్రస్తుత పుస్తకం రచించారని తెలిపారు. ఈ పుస్తకం ఆవిష్కణ సందర్భంగా డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి రచయితలను అభినందిస్తూ, మరిన్ని పుస్తకాలను రచించాలాని కోరారు. పుస్తక రచన, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ పుస్తకం మున్ముందు ఉన్నత విద్యను అభ్యసించబోయేవారికి బాగా ఉపయోగ పడుతుందని మజ్జి. శశిభూషణ రావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ పుస్తకంలో చాలా విషయాలను చాలా చక్కగా పొందుపరచారని పేర్కొంటూ బొత్స సందీప్ రచయితలను అభినందించారు. ఈ పుస్తకావిష్కరణలో రఘు ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు రోహిణి చనమల్లు, వసంత హైస్కూల్ సైన్స్ ఉపాధ్యాయుడు సిరిపురపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపి బొత్స ఝాన్సీ

కుళాయి కనెక్షన్లు వేయరా?

ప్రజాశక్తి - రామభద్రపురం
మండలంలోని బూసాయవలసలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటా కుళాయి కనెక్షన్లు మంజూరైనప్పటికీ పనులు మాత్రం ముందుకు కదల్లేదు. పనులు ప్రారంభమై 4 నెలలైనా అతిగతీ లేదనీ ఈ వేసవికి కూడా ఊరి చివర నేల బావులే దిక్కని గ్రామ మహిళలు ఆవేదన చెందుతున్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటా కుళాయిల ద్వారా నీరందిస్తామని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చెప్పి ఇళ్ళ ముందు కనెక్షన్లు కోసం అందంగా ఉన్న రోడ్లు తవ్వి పాడు చేశారు. కానీ కనెక్షన్లు మాత్రం వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో ప్రతీ ఇంటికి కనెక్షన్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఐదిల్లకు ఒక కనెక్షన్ వేస్తామని ఇళ్ళ మధ్య తగు వులు పెడుతు న్నారని సర్పంచ్ ప్రతినిధి సాంబశివరావు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటింటా కనెక్షన్లు వేసి తాగునీటి ఎద్దడిని నివారిం చాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

ఈ రోడ్డునే తవ్వి వదిలేశారు..

ప్రభుత్వ భవనాలున్నా అద్దె కొంపల్లోనే?

ప్రజాశక్తి - వేపాడ
మండలంలోని సింగరాయ గ్రామంలో రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఒక మినీ అంగన్వాడీ కేంద్రం ఉన్నాయి. ఈ మూడు భవనాలకూ ప్రభుత్వం అద్దె చెల్లిస్తుంది. గ్రామంలో ప్రభుత్వ భవనాలు పాఠశాల, గత ప్రభుత్వం నిర్మించిన గ్రామపంచాయతీ భవనం ఖాళీగానే ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు వాటిని వినియోగించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉన్నప్పటికీ అద్దె భవనాల్లో ఎందుకు అంగన్‌వాడీ కేంద్రాలను నడిపిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లోకి అంగన్‌వాడీ కేంద్రాలను మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అద్దె భవనంలో నడుస్తున్న సింగరాయి కేంద్రం

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-విజయనగరం కోట
టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు , నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి సూచన మేరకు శనివారం జయహో ఎస్‌సి కార్యక్రమం నిర్వహించారు. 27వ డివిజన్ జొన్నగుడ్డి - స్టేడియం పేట ప్రాంతంలో దళిత కుటుంబాల ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం దళితులకు చేసిన అన్యాయాలను వివరించారు. దళితులకు రక్షణ, ఆర్థిక, సామాజికాభివృద్ధి కల్పించాలంటే టిడిపి, జనసేనకు మద్దతివ్వాలని కోరారు. ఎస్‌సి సెల్ నాయకులు గొండేల ప్రకాష్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరిగింది.

ఇంటింట ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు తానావీధి, గజపతినగరం గ్రామం, గజపతినగరం మండలం, విజయనగరం జిల్లా కాపురస్తులు కర్రి శ్రీనివాసరావు, S/o లేటు గురుమూర్తి ఇచ్చిన బోగట్టాపై పబ్లిక్ నోటీసు.

నా క్లయింటు క్రింది వివరించిన షెడ్యూలు దాఖల నివాసము Flat క్రయ దస్తావేజు నెం-4094/2017 తేదీ 11-10-2027, S.R.O విజయనగరం (West) క్రయం పొందినారు. సదరు క్రయచీటి ఒరిజనల్, నా క్లయింటు 20-02-2024న Xerox Copies తీయ నిమిత్తం, విజయనగరంలో ప్రయాణం చేయుచుండగా RTC బస్సు లో పోయినది. I టౌన్ పోలీస్ స్టేషన్, విజయనగరం వారికి తేదీ 21-02-2024న తెలియపరచగా వారు 03-03-2024న సదరు ఒరిజనల్ దస్తావేజు లభ్యం కాలేదని Certificate జారీ చేసినారు. సదరు ఒరిజనల్ క్రయచీటి ఎవరికైనా దొరికిన యెడల మరియు కొనుగోలు చేయదలచిన యెడల క్రింది పేర్కొనబడిన న్యాయవాదికి గానీ, పై ఎడ్రస్సు వారికి అనగా కర్రి శ్రీనివాసరావుకు గానీ సెల్ : 7013528103 తెలియజేయవలెను.

N.K.Raj Kumar
Advocate & Notary
Kothagraharam,
Vizianagaram
Cell : 9440570108